NRT
AP Non Resident Telugu Society

# E - Magazine - October 2025 Edition




NRT
AP Non Resident Telugu Society

**Andhra Pradesh Non - Resident Telugu Society**
**(An Entity of Govt of AP)**



# ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షులుగా డా. వేమూరు రవి కుమార్

"డా. వేమూరు రవి కుమార్ గారు తేది 27.06.2025న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు మరియు ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షుడిగా తాడేపల్లి లోని సంస్థ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తెలుగువారిని ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టడమే లక్ష్యంగా, ఎన్ఆర్ఐల భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు."






info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# సింగపూర్‌లో ప్రవాస తెలుగు ప్రజలతో సమావేశం : ఆంధ్రప్రదేశ్ వైపు ప్రపంచ దృష్టి



ఏపీఎన్నార్టీఎస్, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుల సంయుక్త ఆధ్వర్యంలో జూలై 2025లో సింగపూర్‌లో జరిగిన ప్రవాస తెలుగు ప్రజలతో సీఎం చంద్రబాబు గ్రీట్ & మీట్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ఈవెంట్ కు సింగపూర్ మరియు ఆగ్నేయాసియా నుండి దాదాపు 1,500 మంది తెలుగు నిపుణులు, పెట్టుబడిదారులు, వ్యాపారస్తులు హాజరయ్యారు.

ఏపీ గతిని మార్చే "జీరో పావర్టీ -P4" కార్యక్రమంలో చొరవ చూపాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఐటీ, సెమీ కండక్టర్స్, పోర్ట్–లెడ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌లో అపార అవకాశాలను చంద్రబాబు చర్చించారు.

ఆంధ్రప్రదేశ్‌కు "బ్రాండ్ అంబాసిడర్‌లుగా" ప్రవాస తెలుగు వ్యాపారవేత్తలు, వ్యవస్థాపకులు పనిచేయాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు ఏపీలో ఉన్నాయని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించడం, ఎగుమతులను బలోపేతం చేయడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఊతమివ్వడంపై చర్చించారు. ప్రవాస తెలుగు సంఘాలు మరియు ఆంధ్రప్రదేశ్ యొక్క అభివృద్ధి వంటి విషయాలపై ప్రవాస తెలుగు ప్రజలతో మమేకమయ్యేందుకు ఏపీఎన్నార్టీఎస్ కు ఈ సమావేశం చక్కటి వేదికైంది.



# ఏపీఎన్నార్టీ సొసైటీ ఎన్నారై ఇన్వెస్ట్ మెంట్ క్లబ్ ప్రారంభం : ప్రపంచ తెలుగు నాయకత్వంతో అనుసంధానం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నారై ఇన్వెస్ట్‌మెంట్ క్లబ్ (ఆంధ్రా CXO క్లబ్)ను ప్రారంభించింది. 135కు పైగా దేశాలలో తెలుగు మూలాలున్న CXO (సీఎక్స్‌వో)లు, వ్యవస్థాపకులు, వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులను ఏకం చేసే ఒక ప్రత్యేకమైన ప్రపంచ నాయకత్వ వేదిక ఈ క్లబ్.






ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రపంచ పెట్టుబడి నెట్‌వర్క్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ క్లబ్ కు నేతృత్వం వహిస్తున్నారు. ప్రవాస తెలుగు ప్రజల ప్రతిభ, మూలధనం, వ్యాపార నైపుణ్యాలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని నేరుగా అనుసంధానించడం ఈ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యం. ప్రపంచ పెట్టుబడిదారులతో అనుసంధానమయ్యేందుకు, ప్రవాస తెలుగు ప్రజల ద్వారా పెట్టుబడులను ఆకర్షించేందుకు ఒక నిర్మాణాత్మక వేదికగా ఈ క్లబ్ నిలుస్తుందని కొండపల్లి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.

టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ మరియు విద్య వంటి ప్రాధాన్య రంగాలలో ఎన్నారైల నేతృత్వంలో పెట్టుబడులు, ఎగుమతులు మరియు భాగస్వామ్యాలను ఆహ్వానించేందుకు ఏపీఎన్నార్టీఎస్ కృతనిశ్చయంతో ఉందని ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ వేమూరు అన్నారు.



### ఆంధ్రా CXO క్లబ్ ముఖ్యాంశాలు:

- **వ్యూహాత్మక నెట్‌వర్కింగ్:** ప్రత్యేకమైన ఈవెంట్‌లు, ప్రపంచ ఎక్స్‌పోలు, డెలిగేషన్‌ల ద్వారా టాప్ CXOలు, వ్యవస్థాపకులు, విధానకర్తలతో అనుసంధానం కావడం
- **వ్యాపార అవకాశాలు:** GITEX దుబాయ్, సింగపూర్ టెక్, CII సమ్మిట్ వంటి అంతర్జాతీయ పెట్టుబడుల వేదికలలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించడం
- **విధానపరమైన ప్రభావం:** ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక, పారిశ్రామిక విధానాలకు సంబంధించిన ప్రణాళికలపై ప్రభుత్వ పెద్దలతో భేటీ కావడం
- **ప్రచారం & గుర్తింపు:** ఆవిష్కరణలను ప్రదర్శించడం, CXO ఆంధ్ర ఈ-మ్యాగజైన్‌లో గుర్తింపు తెచ్చుకోవడం, ప్రపంచ భాగస్వాములతో అనుసంధానం కావడం
- **సంరక్షణ & సాంస్కృతిక ప్రత్యేకతలు:** ఎన్నారైల సహాయసహకారాలు, వీఐపీ టెంపుల్ యాక్సెస్, నాయకత్వాన్ని వారసత్వంతో మేళవించే వెల్‌నెస్ రిట్రీట్‌లు.

మరింత సమాచారం కోసం ఈ లింక్ క్లిక్ చేయండి: https://andhracxo.club/

# పెట్టుబడుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినూత్న ప్రయత్నం:

# ప్లగ్ & ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పాలసీ 4.0

### భవిష్యత్ పారిశ్రామిక వ్యవస్థ:

'ప్లగ్ & ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పాలసీ 4.0'ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించింది. పరిశ్రమల స్థాపనను వేగవంతం చేయడం, ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడం, ప్రవాస తెలుగు ప్రజలను (NRT-ఎన్నార్టీ) రాష్ట్ర ఆర్థిక రూపాంతరంలో భాగస్వాములుగా చేయడం లక్ష్యంగా ఈ పాలసీని ఏపీ ప్రభుత్వం రూపొందించింది.

మౌలిక సదుపాయాల కల్పన, సరళీకృత (సింగిల్ విండో) అనుమతుల వ్యవస్థ, ఆకర్షణీయమైన ఆర్థిక ప్రోత్సాహకాలతో కూడిన ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల (PIP) అభివృద్ధిని ఈ పాలసీ ప్రోత్సహిస్తుంది. దపరిశ్రమల స్థాపన ప్రక్రియలో జాప్యం లేకుండా త్వరితగతిన ఆయా పరిశ్రమలు కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఈ పాలసీ దోహదపడుతుంది.

"ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలతో కొత్త ఇండస్ట్రియల్ పార్కులు రాబోతున్నాయి. పెన్ డ్రైవ్ పెట్టగానే ప్లగ్ అండ్ ప్లే మోడ్‌లో వెంటనే కంప్యూటర్ కు కనెక్ట్ అయిన మాదిరిగా 'ప్లగ్ & ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పాలసీ 4.0' ద్వారా మార్కెట్ తో పెట్టుబడిదారులు వేగంగా కనెక్ట్ కావచ్చు"

### రాష్ట్రవ్యాప్త విజన్: 175 ఎంఎస్ఎంఈ (మీఎస్ఎంఈ) పార్కులు:

ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున మొత్తం 175 ఎంఎస్ఎంఈ (MSME) ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయాలన్న చరిత్రాత్మక నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం తీసుకుంది. 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆ పార్కులను స్థాపించి తద్వారా సుమారు 2.5 లక్షల ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ సహకారంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలనుకున్న ఎన్నారైలకు ఇది సరైన వేదిక. ప్రాంతీయాభివృద్ధితో పాటు సూక్ష్మ, మధ్య తరహా, భారీ పరిశ్రమలలో పెట్టుబడులకు ఎంతో దూరదృష్టితో చేపట్టబోతున్న ఈ ప్రాజెక్ట్ ఓ సువర్ణావకాశం.

### ఈ ప్రాజెక్ట్ ప్రవాస తెలుగు ప్రజలకు ( NRT-ఎన్నార్టీ) ఎందుకు కీలకం?

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనుకునే ఎన్నార్టీలకు ఇదో మంచి అవకాశం. అంతర్జాతీయ నైపుణ్యాన్ని ఉపయోగించి ఏపీలో పెట్టుబడి పెట్టాలనుకునే ఎన్నార్టీ వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, నిపుణులకు ఇది ఒక చక్కని వేదిక.

- **సౌకర్యాలు** – ముందస్తుగా నిర్మించిన ఫ్యాక్టరీ షెడ్లు, అభివృద్ధి చేయబడిన ప్లాట్‌లు
- **స్థలం అనుకూలతలు** – ఓడరేవులు, విమానాశ్రయాలు, లాజిస్టిక్స్ కారిడార్‌లకు సమీపంలో పరిశ్రమలకు స్థలాలు
- **నైపుణ్యం కలిగిన శ్రామికులు** – రాష్ట్రవ్యాప్తంగా 300కుపైగా సాంకేతిక సంస్థల ద్వారా మద్దతు
- **పొరుగు రాష్ట్రాల కంటే తక్కువ ఖర్చు** – పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే 25% తక్కువ ఖర్చుతో పరిశ్రమలు, వ్యాపారాలు
- **ప్రభుత్వ భాగస్వామ్యం** – శంకుస్థాపన మొదలు ప్రారంభోత్సవం వరకు ఏపీఐఐసీ (APIIC) సంపూర్ణ సహకారం

### ప్లగ్ & ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పాలసీ 4.0 ముఖ్యాంశాలు:

| విశేషాలు | ముఖ్యాంశాలు |
|---|---|
| వ్యాపారం చేయడంలో సౌలభ్యం | ఏపీఐఐసీ ద్వారా అన్ని ప్రాజెక్ట్ లకు సింగిల్ విండో విధానంలో ఆమోదం |
| సౌకర్యవంతమైన అభివృద్ధి నమూనాలు | 1 పూర్తిగా ప్రైవేట్, 2 ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ-హైబ్రిడ్), 3 ప్రైవేట్ డెవలపర్లకు ప్రభుత్వ భూమిని లీజుకు ఇవ్వడం |
| ఆర్థిక ప్రోత్సాహకాలు | ఎకరానికి పెట్టుబడి సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ మినహాయింపులు, భూమి మార్పిడి ఫీజు రాయితీలు |
| పెట్టుబడుల విభాగాలు | ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఔషధాలు, టెక్స్‌టైల్స్, మరియు సెమీకండక్టర్లు |
| గ్రీన్ & స్మార్ట్ డిజైన్ | పునరుత్పాదక శక్తి సమీకరణ, జీరో-లిక్విడ్-డిశ్చార్జ్ పార్కులు, అధునాతన డిజిటల్ మౌలిక సదుపాయాలు |

## ఏపీఎన్నార్టీ (APNRT) పాత్ర:

"అవకాశాలను అనుకూలంగా మలుచుకొని సులభంగా విజయం సాధించడం" ఏపీఎన్నార్టీ సొసైటీ, ఏపీఐఐసీ మరియు ఇతర రాష్ట్ర శాఖలతో సన్నిహితంగా ఉంటూ ఎన్నార్టీలకు ఏపీఎన్నార్టీ సొసైటీ మద్దతుగా నిలుస్తుంది. పారిశ్రామిక ప్రాజెక్టులను గుర్తించడం, విధానపరమైన పనుల గురించి ఎన్నార్టీలకు దిశానిర్దేశం చేయడం, స్థానిక సంస్థలతో భాగస్వామ్యాలను నిర్మించడంలో ఎన్నార్టీలకు సొసైటీ సహాయపడుతుంది.

**ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నార్టీలు కింద తెలిపిన అవకాశాలను అన్వేషించమని ఆహ్వానిస్తుంది:**

- ఎంఎస్ఎంఈ (MSME)లు మరియు స్థానిక పారిశ్రామికవేత్తలు, వ్యవస్థాపకులతో జాయింట్ వెంచర్లు
- గుర్తించబడిన ఇండస్ట్రియల్ పార్కులలో భూమిపై లేదా సౌకర్యాలపై పెట్టుబడులు
- అధునాతన తయారీ రంగాలకు టెక్నాలజీ సహకారం
- ప్రపంచ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి భాగస్వామ్యాలు

ఏపీ పారిశ్రామిక పురోగతికి 'ప్లగ్ & ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పాలసీ 4.0' ఒక మూలస్తంభంగా నిలుస్తుంది. స్థిరత్వం, ఆవిష్కరణ మరియు సమగ్రతపై దృష్టి సారించిన ఈ పాలసీ... ఎన్నార్టీలకు వారి మూలాలతో తిరిగి అనుసంధానమయ్యే ఒక మంచి అవకాశంగా నిలుస్తుంది.

ఈ పాలసీకి సంబంధించిన మరిన్ని వివరాల కోసం ఈ కింది లింక్ క్లిక్ చేయండి:

https://apiic.in/plug-and-play-infrastructure-policy/

# ఎన్నార్టీ (NRT) ఐకాన్ టవర్, అమరావతి - తెలుగువారి గర్వానికి ప్రపంచ ప్రతీక

ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు (ఏపీఎన్నార్టీ - APNRT) సొసైటీ ద్వారా రూపుదిద్దుకుంటున్న ఒక చరిత్రాత్మక కట్టడం ఎన్నార్టీ (NRT) ఐకాన్ టవర్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతి గడించిన ఖ్యాతికి ప్రతీక ఈ కట్టడం. ఏపీఎన్నార్టీ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ పి. వేమూరు ఆలోచనలతో ప్రపంచ ప్రఖ్యాత కట్టడంగా ఇది రూపుదిద్దుకుంటోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలుగు ప్రజల విజయాలు, ఐక్యతకు చిహ్నం ఈ టవర్. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిలో మొదటి అక్షరం "A" ఆకారంలో ఈ టవర్‌ను అత్యాధునిక నమూనాలో తీర్చిదిద్దుతున్నారు. విలాసవంతమైన నివాసాలు, ప్రీమియం ఆఫీసులు, ప్రత్యేకమైన రిటైల్ స్పేస్‌లతో ఈ బిల్డింగ్ రూపుదిద్దుకుంటోంది. ఆధునికత మరియు సాంస్కృతికత ఉట్టిపడేలా ఈ నిర్మాణం ఉండబోతోంది.

కృష్ణా నది తీరాన సుమారు 5.58 ఎకరాల సువిశాల స్థలంలో ఈ ఐకాన్ టవన్‌ను నిర్మిస్తున్నారు. సెక్రటేరియట్, అసెంబ్లీ, సెంట్రల్ పార్క్‌లతో అమరావతి కోర్ గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో ఈ బిల్డింగ్ ఉండనుంది. కెల్లర్ గ్రౌండ్ ఇంజనీరింగ్ సంస్థ గ్రౌండ్ వర్క్, స్పేస్ జునిపర్ అస్యూర్ JV (కొరియా) డిజైన్, టర్నర్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌తో ఈ ఐకాన్ టవర్ ప్రపంచ స్థాయిలో రూపుదిద్దుకుంటోంది. సుమారు 800 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్



అద్భుతంగా ఈ టవర్ నిలవనుంది. వినూత్న ఆవిష్కరణ, డిజైన్‌లతో అమరావతి స్కైలైన్‌ను పునర్నిర్వచిస్తూ తెలుగు ప్రజల ఆకాంక్షలకు శాశ్వత చిహ్నంగా ఈ టవర్ నిలుస్తుంది.

**మరిన్ని వివరాలకు సంప్రదించండి 24/7 హెల్ప్ లైన్ నెంబర్లు** +91 0863 2340678, **వాట్సాప్** +91 85000 27678 ● **ఈ మెయిల్ :** icon@apnrts.com

N₹T
AP Non Resident Telugu Society

# Andhra Pradesh Non Resident Telugu Society

(An Entity of Govt. of AP)

## Services offered to overseas Residents of AP

www.apnrts.ap.gov.in



Sri N. Chandra Babu Naidu
Chief Minister of Andhra Pradesh



Sri Kondapalli Srinivas
Minister for MSME, SERP, NRI Empowerment

**Repatriation :** End to end coordination in bringing back destitute and under privileged migrants during medical emergencies or deaths, harassment from sponsors, out of status, During Amnesty, etc. with assistance from APNRTS Coordinators & Indian Embassy In exceptions, APNRTS provides air ticket, food & travel expenses to the distressed migrants to safely bring back to AP. and also Amnesty Services.

**Ambulance :** Free ambulance service from Airports to home towns/villages of the deceased towards transportation of mortal remains of under privileged migrants and also to the migrants with crical health issues who are stretcher bound

**Ex-Gratia :** Financial assistance of Rs. 50,000/-is given to bereaved families of migrant workkers who goes abroad to earn more for making the family economically stronger and dies abroad unfortunately. This is provided to support family members due to loss of their sole bread winner.

**Amnesty :** APNRTS assists destitute & deserving illegal migrants not having any funds to come back home by paying immigration fines, providing one-way air ticket, transportation from airport to their hometown/village along with food expenses etc, during Amnesty drives conducted by GCC&SEA countries.

**AP Police NRI Cell :** Grievance resolution assistance to overseas residents of AP for problems faced by them in hometown with assistance from Police Dept. (CID Cell). Issues related to property Disputes, marital Disputes, Cheating & Fraud etc., are facilitated by NRI Cell for resolution, The NRI Cell acts as a bridge between NRIs and local police departments, ensuring timely legal support and follow-up until Reasonable resolution is provided.

**Safe Migration Awareness :** Awareness Campaigns for educating migrants & their families about consequences of illegal migration & benefits of legal migration. Pre-Departure Orientation & Training to outgoing migrants, a mandate program for ensuring their safety.

**Vidya Vahini :** Free counselling sessions to students aspiring to study abroad. Assistance, from university application process till pre departure training after visa grant. Free languages (IELTS, TOEFL, GRE, German etc.) training is also provided to students under this service. Also guidance for 'Ambedkar Overseas Vidya Nidhi' enrollment is given.

**Investment Guidance :** To bring global investments and companies into the state and enthuse NRTs to be a part of Andhra Pradesh Growth story, guidance, assessment and facilitation assistance is provided to interested NRTs wishing to invest in the state under this service.

**APNRT Trust :** Asistance to overseas residents of AP in getting necessary permissions from various departments for developmental activities and facilitation of said works aimed at developing their hometowns/villages or places of their choice.

**Pravasandhra Bharosa Bima :** Grievance resolution assistance to overseas residents of AP for problems. faced by them in hometown with assistance from Police Dept. (CID Cell). Issues related to property Disputes, marital Disputes, Cheating & Fraud etc., are facilitated by NRI Cell for resolution.

**Online IT Trainings :** Online Training to overseas students and employees of AP origin in advanced & in demand IT technologies aimed at skill upgrading and/or better employment opportunities.

**Temple Travel :** Assistance in visiting 8 sacred & prominent temples in AP, Tirumala, Srikalahasti, Srisailam, Kanipakam, Simhachalam, Annavaram, Vijayawada, Dwaraka Tirumala. Special Darshan and Assistance is provided under this service.

**Sacred Coins :** Foreign coins (currency) from Srivari Hundi that can be used for auspicious occasions are served under this service.

**Passport & PCC :** Guidance and assistance towards Passport and PCC applications, corrections, documentation, appointments, etc.

**Other Services :** TTD Kalyanams, Policy & Procedural Guidance, Lost Documents Retrieval, Guidance to obtain OCI/Aadhar/Pan Card and many more.



Dr. Ravikumar P. Vemuru, MD
Advisor to Govt. of AP
NRT Affairs Services & Investments/
President, APNRT Society

**"APNRTS has vast network or Coordinators who are available round the world to assist Telugu NRIs from AP when necessary"**

info@apnrts.com | www.facebook.com/apnrtsofficial
www.apnrts.ap.gov.in | x.com/apnrtsofficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

**SCAN Here for APNRT Member Registration**

AP Non Resident Telugu Society



# ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సంఘం (APNRTS)

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థ)

## ప్రవాసాంధ్రులకు APNRTS అందించు సేవలు



శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు

Minister for MSME, SERP, NRI Empowerment

24/7 APNRTS Helpline :- 365 రోజులు 24/7 గ్రీవెన్స్ పరిష్కరించడంలో సహాయం మరియు వివిధ దేశాల్లోని ప్రవాసాంధ్రులకు సకాలంలో చట్టబద్ధమైన మార్గదర్శకత్వం

**స్వదేశానికి తరలించడం:** అత్యవసర సమయాల్లో నిరాశ్రయులైన మరియు అర్హులైన వలసదారులను తిరిగి తీసుకురావడం, స్పాన్సర్ ల నుండి వేధింపులు మరియు సమస్యలు ఎదుర్కొంటున్న వలసదారులను, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని భారతీయ రాయబార కార్యాలయం సహాయంతో స్వదేశానికి తీసుకురావడానికి APNRTS ఏర్పాట్లు చేస్తుంది. భారతీయ రాయబార కార్యాలయం టికెట్ ఏర్పాటు చేయలేని పరిస్థితిలో ఆపదలో ఉన్న వలసదారులకు APNRTS విమాన టిక్కెట్లు అందిస్తుంది.

**అంబులెన్స్:** వలసదారుల మృతదేహాలను రవాణా చేయడానికి, అలాగే విదేశాలకు వెళ్ళాక తీవ్ర అనారోగ్యం పాలై తిరిగి స్వదేశానికి వస్తున్నవారికి విమానాశ్రయాల నుండి వారి స్వస్థలాల వరకు ఉచిత అంబులెన్స్ సేవలు.

**ఎక్స్ గ్రేషియా:** దురదృష్టవశాత్తు మరణించిన వలస కార్మికుల కుటుంబాలకు రూ. 50,000/- ఆర్థిక సహాయం బాధిత కుటుంబ ఆర్థిక స్థిరత్వం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఈ మొత్తాన్ని APNRTS పంపిణీ చేస్తుంది.

**అమ్నెస్టీ:** అమ్నెస్టీ సమయంలో ఇమ్మిగ్రేషన్ జరిమానాలు చెల్లించడం, వన్ వే -విమాన టిక్కెట్లు, విమానాశ్రయం నుండి వారి స్వస్థలాలకు రవాణా, ఆహార ఖర్చులతో పాటుగా సరైన నిధులు లేని నిరుపేదలు చిక్కుకుపోయిన" వలసదారులు స్వదేశానికి తిరిగి APNRTS సహాయం చేస్తుంది.

**AP పోలీస్ NRI సెల్:** పోలీస్ డిపార్ట్‌మెంట్ (CID సెల్) సహాయంతో విదేశాలలో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు వారికి స్వదేశంలో ఎదురయ్యే స్థిర, చరాస్తులు, వైవాహిక వివాదాలు. మోసాలు మరియు ఇతరత్రా సమస్యలకు APNRI సెల్ ద్వారా సహాయ సహకారమందించుట.

**సక్రమ వలసలపై అవగాహనా సదస్సులు:** అధిక వలసలు ఉన్న ప్రదేశాలలో సురక్షిత వలసలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, అక్రమ వలసలు మరియు సురక్షిత వలసల ప్రయోజనాల గురించి వలసదారులు మరియు వారి కుటుంబాలకు అవగాహన కల్పించడం అలాగే విదేశాలకు వెళ్తున్న వలస కార్మికులకు ఆయా దేశాల విధానాల గురించి తెలియబరచడానికి మరియు వారి భద్రత కోసం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిన ప్రధాన కార్యక్రమం "ప్రీ డిపార్చర్ ఓరియంటేషన్ మరియు ట్రైనింగ్ (PDOT)." గురించి వివరించటం.

**ఇతర సేవలు:** వివిధ దేశాలలో టిటిడి శ్రీనివాస కళ్యాణాలు, ప్రభుత్వ పాలసీ మరియు విధానపరమైన మార్గదర్శకత్వం, పోయిన పత్రాలను తిరిగి పొందడంలో సహాయం, ఓసిఐ ఆధార్/పాన్ కార్డ్ పొందుటలో సహకారం, ఇంకా మరెన్నో...

**విద్యావాహిని:** విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఉచిత కౌన్సెలింగ్ సెషన్లను నిర్వహించడం మరియు మార్గనిర్దేశం చేయడం విదేశాలలో చదువుకోవాలనే వారి కలను నెరవేర్చడానికి మరియు సాకారం చేయడానికి వారికి సహాయపడటం. "అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధి' పై అవగాహన కల్పించడం.

**పెట్టుబడుల మార్గదర్శకత్వం:** ప్రవాసాంధ్రులను ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగమయ్యేలా ప్రోత్సహించడం. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్స్ ను ప్రోత్సహించి, కొత్తగా కంపెనీలు స్థాపించడంలో NRIలకు మార్గదర్శకత్వం వహించడం జరుగుతుంది.

**APNRT ట్రస్ట్:** ప్రవాసాంధ్రుల ద్వారా వారి సొంత గ్రామములో లేదా వారు ఎంచుకున్న ప్రదేశాల అభివృద్ధి కొరకు APNRT ట్రస్ట్ పూర్తి సహకారము అందిస్తుంది. అటువంటి గ్రామాలను, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయము అందించి ఆదర్శంగా తీరిదిద్దుటకు కావలసిన అనుమతులు తీసుకుని రావటానికి APNRT ట్రస్ట్ సహాయం చేస్తుంది.

**ప్రవాసాంధ్ర భరోసా బీమా:** ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యం కలిగినా నష్ట పరిహారం కింద 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, ప్రమాదం వలన సంభవించే గాయాలు/ అస్వస్థత చికిత్సకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల కింద రూ. 1 లక్ష రూపాయల వరకు చెల్లింపు. బీమా చేయబడిన ఉద్యోగులు మరియు విద్యార్థులకు మరెన్నో ప్రయోజనాలు కలవు.

**ఆన్‌లైన్ శిక్షణలు:** విదేశాలలో చదువుతున్న విద్యార్థులు మరియు ఉద్యోగులు వారి నైపుణ్యాలను పెంచుకొని మరింత మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందుటకు కావలసిన నైపుణ్యాన్ని ఏఫ్ఎస్ఆర్టీఎస్ ఆన్‌లైన్ IT శిక్షణ ద్వారా అందిస్తుంది. ముఖ్యంగా Software శిక్షణలో తీర్చిదిద్దటం జరుగుతుంది.

**పుణ్యక్షేత్రాల పర్యటన:** రాష్ట్రంలోని 8 ప్రసిద్ధ పుణ్యక్షేతాలైన తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీశైలం, సింహాచలం, అన్నవరం, కాణిపాకం, ద్వారకాతిరుమల, ఇంద్రకీలాద్రి దేవాలయాలలో VIP Break ప్రత్యేక దర్శనాలు.

**పవిత్ర నాణేలు (Sacred Coins):** శుభకార్యాలలో వినియోగించటానికై ఆ దేవదేవుడైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి హుండీ నుండి తీసుకువచ్చిన నాణేలను అందచేయటం.

**పాస్‌పోర్ట్ & పిసిసి:** పాస్‌పోర్ట్ మరియు పిసిసి అప్లికేషన్లలో, దిద్దుబాట్లు, డాక్యుమెంటేషన్ & అపాయింట్ మెంట్ల విషయంలో సహాయం.

"ప్రవాసాంధ్రులకు/వలసకార్మికులకు అవసరమైనప్పుడు సహాయం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా APNRTS కోఆర్డినేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు"



డా. రవికుమార్ పి. వేమూరు, ఎండి,
అడ్వైజర్ టు గవర్నమెంట్ ఆఫ్ ఏపి
ఎన్ఆర్‌టి ఎఫైర్స్ సర్వీసెస్ & ఇన్వెస్ట్‌మెంట్స్/
ప్రెసిడెంట్, ఏపిఎన్ఆర్‌టి సొసైటి

info@apnrts.com | www.facebook.com/apnrtsofficial
www.apnrts.ap.gov.in | x.com/apnrtsofficial

24/7 APNRTS హెల్ప్ లైన్ +91 863 2340678 | +91 85000 27678

SCAN Here for APNRT Member Registration

NRT
AP Non Resident Telugu Society

# ప్రవాసాంధ్ర భరోసా బీమా (PBB - పీబీబీ) పునఃప్రారంభం

## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా దుబాయ్‌లో పీబీబీ లాంచ్

ప్రవాసాంధ్ర భరోసా బీమా (PBB)ని ఏపీ సీఎం చంద్రబాబు దుబాయ్ లో పున: ప్రారంభించారు. నాన్-రెసిడెంట్ తెలుగు(ఎన్నార్టీ-NRT) ప్రజలకు సమగ్ర బీమా పథకం అయిన పీబీబీని అక్టోబర్ 24న చంద్రబాబు యూఏఈ టూర్ లో భాగంగా రీస్టార్ట్ చేశారు. దుబాయ్ లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా సమావేశంలో పీబీబీ స్కీమ్ సరికొత్త వెర్షన్‌ను ఆయన ఆవిష్కరించారు. విదేశాల్లో ఉన్న ప్రతి తెలుగు వ్యక్తి భద్రత, సంక్షేమం, రక్షణకు ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని, వారికి అండగా ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

### పీబీబీ పథకం అంటే ఏమిటి?

పీబీబీ అనేది ఒక ఇన్సూరెన్స్ స్కీం. ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి, భద్రతలో భాగంగా ప్రభుత్వం ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని ఏపీఎన్నార్టీ సొసైటీ ద్వారా అమలుచేస్తుంది. విదేశాల్లో నివసిస్తున్న, ఉద్యోగం చేస్తున్న, చదువుతున్న ఆంధ్రా యువకులు, ఉద్యోగులు, వలస కార్మికులు, విద్యార్థులకు సమగ్ర బీమా కవరేజ్‌ను ఈ పథకం అందిస్తుంది.

### ఈ పథకం ద్వారా ఉద్యోగులు/వలస కార్మికులకు కలిగే ప్రయోజనాలు:

- ప్రమాదవశాత్తూ మరణం/శాశ్వత వైకల్యానికి రూ. 10 లక్షల కవరేజ
- పాలసీ సమయంలో లక్ష రూపాయల వరకు వైద్య ఖర్చులు
- రూ.50 వేల వరకు ప్రసూతి ఖర్చులు
- ఉద్యోగం పోయినపుడు, మెడికల్ అన్ ఫిట్ అయినప్పుడు ఎయిర్ ఫేర్ రీయింబర్స్ మెంట్
- విదేశాల్లో రూ. 45 వేల వరకు చట్టపరమైన సహాయం

### విద్యార్థులకు

- ప్రమాదవశాత్తూ మరణం/శాశ్వత వైకల్యానికి రూ. 10 లక్షల కవరేజ్
- పాలసీ సమయంలో లక్ష రూపాయల వరకు వైద్య ఖర్చులు
- మెడికల్ అన్ ఫిట్ అయ్యి చదువుని కొనసాగించలేకపోతే ఎయిర్‌ఫేర్ రీయింబర్స్ మెంట్




### ఉద్యోగులు / వలస కార్మికులు & విద్యార్థులకు అవసరమైన డాక్యుమెంట్లు:

- పాస్‌పోర్ట్ (ముందు & వెనుక)
- ఆంధ్రప్రదేశ్ అడ్రస్ ప్రూఫ్
- వీసా / వర్క్ పర్మిట్ / ఎంప్లాయిమెంట్ ప్రూఫ్/ ఆఫర్ లెటర్ / ఎడ్యుకేషన్ ప్రూఫ్

### రిజిస్ట్రేషన్ & నమోదు

ఈ క్రింద తెలిపిన లింక్ క్లిక్ చేసి రిజిస్టర్ కావచ్చు:
https://apnrts.ap.gov.in/insurance
(క్యూఆర్ కోడ్ మ్యాగజైన్ వెర్షన్‌లో అందుబాటులో ఉంది)

### సందేహాల కోసం సంప్రదించండి:

ఏపీఎన్నార్టీ సొసైటీ (24/7 హెల్ప్ లైన్)
వాట్సాప్: +91 85000 27678
కాల్: +91 863 2340678
ఈ మెయిల్: insurance@apnrts.com

### అర్హత & ప్రీమియం

| కేటగిరీ | వయో పరిమితి | ప్రీమియం(జీఎస్టీతో కలిపి) | పాలసీ వ్యవధి | రెన్యువల్ |
|---|---|---|---|---|
| ఉద్యోగులు / వలస కార్మికులు | 18 - 60 సంవత్సరాలు | రూ.590 | 3 Years | రెన్యువల్ చేయవచ్చు |
| విద్యార్థులు | 18 - 60 సంవత్సరాలు | రూ.218 | 1 Year | రెన్యువల్ చేయవచ్చు |

**విద్యార్థుల కొరకు ప్రయోజనాలు: (ప్రీమియం Rs.218/- ఒక సంవత్సరానికి) (వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య)**

**ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన**

- **బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల ఆర్థిక సహాయం**
- ప్రమాదం వలన మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించడానికి లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకునితో పాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

**ప్రమాదం వలన సంభవించే గాయాల వల్ల అస్వస్థతకు గురైతే**

- ప్రమాదం వలన సంభవించే గాయాలకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల క్రింద లక్ష రూపాయల వరకు చెల్లింపు
- **ప్రమాదంకు గురై చదువు కొనసాగించడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే ఆ వ్యక్తికి, ఒక సహాయకునికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన చార్జీల చెల్లింపు**

**కావాల్సిన పత్రాలు/ డాక్యుమెంట్స్ (ఉద్యోగులు, వలస కార్మికులు మరియు విద్యార్థుల కొరకు):**

- పాస్‌పోర్ట్ ఫ్రంట్ పేజీ
- పాస్‌పోర్ట్ బ్యాక్ పేజీ
- ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా లేదా సివిల్ ఐడీ లేదా అకామా లేదా ఆఫర్ లెటర్)

**24/7**

**మరిన్ని వివరాలకు APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్**
**+91 863 2340678**
**వాట్సాప్ నెంబర్**
**+91 8500027678**
**insurance@apnrts.com ను సంప్రదించగలరు**

**ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి మరియు భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ APNRT సొసైటీ ద్వారా "ప్రవాసాంధ్ర భరోసా బీమా" పథకాన్ని అందిస్తోంది.**



**ఈ బీమా పొందాలంటే**

18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన, ఉద్యోగులు, వలస కార్మికులు 3 సంవత్సరాలకు కేవలం రూ. 590/-లు మరియు విద్యార్థులు ఒక (01) సంవత్సరానికి కేవలం రూ.218/-లు చెల్లించి ఈ బీమా పొందవచ్చు

**ఉద్యోగులు, వలస కార్మికుల కొరకు ప్రయోజనాలు: (ప్రీమియం Rs.590/- 3 సంవత్సరాలకు) (వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య)**

**ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన**

- **బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ. 10 లక్షల ఆర్థిక సహాయం**
- ప్రమాదం వలన మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించడానికి లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకునితో పాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
- **ప్రమాదం వలన మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన వారి కుటుంబ సభ్యులకు ఆసుపత్రి ఖర్చుల క్రింద బీమా కాలపరిమితి వరకు సంవత్సరానికి రూ. 50 వేల వరకు చెల్లింపు**




**కంపెనీ యాజమాన్యంతో న్యాయపరమైన సమస్యలకు**

ఉద్యోగ సమయంలో కంపెనీ యాజమాన్యంతో ఏదైనా సమస్యలు తలెత్తినట్లైతే, ఆ సమస్యల పరిష్కారానికి అయ్యే **న్యాయ పరిష్కార ఖర్చుల క్రింద రూ.45 వేల వరకు చెల్లింపు**

**ప్రమాదం వలన సంభవించే గాయాలు / అస్వస్థతకు గురైతే**

- **ప్రమాదం వలన సంభవించే గాయాలు/ అస్వస్థత చికిత్సకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల క్రింద లక్ష రూపాయల వరకు చెల్లింపు**
- ప్రమాదం/అస్వస్థతకు గురై ఉద్యోగం చేయడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే ఆ వ్యక్తికి, ఒక సహాయకునికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

**మహిళా ఉద్యోగులకు**

బీమా చేయబడిన మహిళా ప్రవాసాంధ్రులు (ఉద్యోగులు) **బీమా కాలపరిమితిలో సాధారణ ప్రసూతి ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ. 35 వేల** వరకు లేదా **సిజేరియన్ ఆపరేషన్ ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ. 50 వేల** వరకు చెల్లింపు



# ఏపీఎన్నార్టీ సొసైటీ : 24/7 హెల్ప్ లైన్ సేవలు

నాన్-రెసిడెంట్ తెలుగు(ఎన్నార్టీ) వారికి మద్దతుగా నిలవాలన్న లక్ష్యంతో ఏపీఎన్నార్టీఎస్ పనిచేస్తోంది. మానవతాపరమైన, చట్టపరమైన, సంక్షేమపరమైన అంశాలలో ఎన్నార్టీలకు భద్రతనందిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తోంది. విదేశాల్లో నివసిస్తున్న తెలుగువారంతా కలిసికట్టుగా, సురక్షితంగా భావించేలా చేయడమే ఏపీఎన్నార్టీఎస్ ఉద్దేశ్యం.

### ప్రధాన సేవలు:

- మరణించిన లేదా గాయపడిన వలసదారులను గౌరవప్రదంగా అంబులెన్స్ లో రవాణా చేయడం
- విదేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.50 వేలు ఎక్స్ గ్రేషియా
- ఆపద లేదా ఆమ్నెస్టీ కార్యక్రమాల సమయంలో తిరిగి వచ్చేందుకు సమన్వయం చేయడం, రీపాట్రియేషన్ సాయం
- ఆంధ్రప్రదేశ్‌లోని 8 ప్రముఖ ఆలయాలకు ఉచిత తీర్థయాత్ర
- ప్రీ-డిపార్చర్ ఓరియెంటేషన్ (పీడీవోటీ) - విదేశీ ఉపాధి కోసం వలసదారులను సురక్షితంగా సన్నద్ధం చేయడం
- 24/7 ఎన్నారై హెల్ప్ లైన్ - రియల్ టైమ్ గ్రీవెన్స్ సపోర్ట్, ఎంబసీ సమన్వయం
- విద్యావాహిని - విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు మార్గదర్శిగా ఉండడం

### అక్టోబర్ 2025లో 24/7 హెల్ప్‌లైన్ పనితీరు

| అక్టోబరులో మాట్లాడిన కాల్స్ సంఖ్య - 1448 | | |
|---|---|---|
| ఇన్ కమింగ్ | ఔట్ బౌండ్ | వాట్సాప్ |
| 583 | 595 | 270 |

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలుగు ప్రజల సహాయం కోసం కమాండ్ సెంటర్‌గా ఏపీఎన్నార్టీ హెల్ప్ లైన్ కొనసాగుతోంది. ఎంబసీలు, భారత మిషన్లు, స్థానిక సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేస్తుంది

### మానవతాపరమైన సహాయం: ఉచిత అంబులెన్స్ సేవ

అక్టోబర్ 2025లో, మరణించిన లేదా గాయపడిన వలసదారులను విమానాశ్రయాల నుండి వారి స్వస్థలాలకు తీసుకురావడానికి 20 ఉచిత అంబులెన్స్ సేవలను అందించారు.

### గ్రీవెన్స్ రిడ్రెసల్ & రీపాట్రియేషన్స్

కంబోడియా మరియు థాయిలాండ్‌తో సహా భారత ఎంబసీలు, కాన్సులేట్లు మరియు స్థానిక అధికారులతో సన్నిహిత సమన్వయం ద్వారా విస్తృతమైన మానవతాపర సహాయాన్ని ఏపీఎన్నార్టీఎస్ సులభతరం చేస్తోంది. రీపాట్రియేషన్(స్వదేశానికి పంపడం లేదా స్వదేశానికి తిరిగి వెళ్లడం) ఆర్థిక మోసాలు, అక్రమ నియామకాలు మరియు తప్పిపోయిన, ఆపదలో ఉన్న ప్రవాస తెలుగు ప్రజలకు సకాలంలో సాయం అందిస్తోంది.

### కంబోడియా, మయన్మార్, లావోస్, థాయిలాండ్‌లో తెలుగు వారికి సహాయం:

ఈ ప్రాంతాలలో నియంత్రణ లేని ఉపాధి కల్పన సంస్థల వల్ల 124 మంది తెలుగు కార్మికులు ఇబ్బంది పడ్డారు. వారిలో అనేకమంది ఆన్‌లైన్ స్కామ్ సెంటర్లలో, మోసపూరిత ఉద్యోగాలలో చిక్కుకున్నారు. పాస్‌పోర్ట్ జప్తు, వేతనాలు చెల్లించకపోవడం, చట్టపరమైన రుజువు లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొన్నారు. వారికి ఏపీఎన్నార్టీఎస్ సహాయం అందించింది.

స్కామ్ సెంటర్ల నుండి 61 మంది తెలుగు కార్మికులను ఏపీఎన్నార్టీఎస్ రక్షించింది. ఫ్నామ్ పెన్‌లోని భారత ఎంబసీ సమన్వయంతో వారిని స్వదేశానికి ఏపీఎన్నార్టీఎస్ పంపింది. వారికి అత్యవసర సహాయం చేయడమే కాకుండా ఎగ్జిట్ పర్మిట్‌ల విషయంలో కాన్సులర్ సపోర్ట్ అందించింది.

భారత్, ఆగ్నేయాసియాలో వేళ్లూనుకుపోయిన అక్రమ నియామకాల వ్యాపారం చేసే ఏజెంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకునే ప్రక్రియను పర్యవేక్షిస్తాం. జూలై 2024 నుంచి ఆచూకీ తెలియని కార్మికులకు సంబంధించి వారి కుటుంబ సభ్యులతో సంప్రదింపులను పునరుద్ధరించింది.

విదేశాలలో 63 మంది బాధితులు ఏపీఎన్నార్టీఎస్ నెట్‌వర్క్ ద్వారా సహాయాన్ని పొందుతున్నారు. 24x7 హెల్ప్ లైన్, వాట్సాప్ ఛానెళ్లు, జిల్లా స్థాయి సమన్వయం ద్వారా బాధితుల సమాచారాన్ని ఏపీలోని కుటుంబాలకు చేరవేస్తూ ఆ కుటుంబాలకు మద్దతుగా నిలుస్తోంది.

### విస్తృతంగా ప్రపంచ స్థాయి ప్రయత్నాలు:

ఆగ్నేయాసియా వెలుపల ఇజ్రాయెల్, కువైట్, యూఏఈ, ఒమన్, సౌదీ అరేబియా, అమెరికా, లావోస్, మయన్మార్, మలేసియా, బంగ్లాదేశ్, మాలి, బహ్రెయిన్‌లలో హాస్పిటాలిటీ, లాజిస్టిక్స్ మరియు సర్వీస్ రంగాలలో పనిచేస్తున్న తెలుగు వారికి మానవతాపరమైన మరియు చట్టపరమైన సహాయాన్ని ఏపీఎన్నార్టీఎస్ విస్తరించింది. ఉపాధికి సంబంధించిన వివాదాలు, వేతనాల నిలిపివేత, వీసా ఓవర్‌స్టే, డిపోర్టేషన్ సమస్యలు పరిష్కరించడం, తప్పిపోయిన లేదా నిర్బంధానికి గురైన వ్యక్తుల కుటుంబాలకు మద్దతుగా నిలవడం వంటివాటిని ఏపీఎన్నార్టీఎస్ చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలుగు ప్రజలకు మద్దతుగా నిలవడంలో ఏపీఎన్నార్టీఎస్ ముందుంటుంది.

అక్టోబర్ 2025లో 24×7 హెల్ప్ లైన్ ద్వారా స్వీకరించిన 26

ఫిర్యాదులలో 6 పరిష్కారమయ్యాయి.

ఏపీ ఇన్వెస్ట్ మెంట్ సేఫ్టీ & సెక్యూరిటీ సెల్ & ఎన్నారై గ్రీవెన్స్ రిడ్రెసల్ సెల్ – అక్టోబర్ 2025 సారాంశం

ఆంధ్రప్రదేశ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్ మెంట్ (సీఐడీ) ఆధ్వర్యంలో ఏపీ ఇన్వెస్ట్‌మెంట్ సేఫ్టీ & సెక్యూరిటీ సెల్ పనిచేస్తోంది. ఏపీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ లో ఉన్న ఈ సెల్... పెట్టుబడిదారులు మరియు ఎన్నార్టీల ఆస్తులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

సెక్షన్/డిపార్ట్ మెంట్: ఏపీఎన్నారై సెల్

అక్టోబరు నెలలో వచ్చిన కేసుల వివరాలు

| సివిల్/ ఆస్తి తగాదాలు వైవాహిక/ | చీటింగ్ | ఇతర కేసులు | మొత్తం కేసుల సంఖ్య |
|---|---|---|---|
| 2 | 7 | 4 | 13 |

ఈ క్రింది సమస్యలను ఈ సెల్ పరిష్కరిస్తుంది:

- ఆస్తుల ఆక్రమణ, కబ్జాల నుండి రక్షణ
- పరిశ్రమలు మరియు వ్యక్తుల భద్రత



- పారిశ్రామిక ప్రాంగణాలలో శాంతిభద్రతల నిర్వహణ
- సైబర్ క్రైమ్ కేసులు
- విదేశీ పెట్టుబడిదారులు లేదా నిపుణులకు సంబంధించిన వీసా సమస్యలు
- స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు మరియు పెట్టుబడిదారులకు సురక్షితమైన నివాసయోగ్యమైన వాతావరణాన్ని కల్పించడం

అక్టోబర్ 2025లో, ఏపీఎన్నారై సెల్ దృష్టికి 13 కేసులు వచ్చాయి. వీటిలో 2 సివిల్/ఆస్తి వివాదాలు, 7 వైవాహికపరమైన లేదా చీటింగ్ కేసులు, 4 ఇతర కేసులు ఉన్నాయి. వీటిలో ఒక కేసు రెవెన్యూ అధికారులకు, 9 స్థానిక పోలీసులకు, 2 సీఐడీ (ఎన్నారై సెల్)లకు అప్పగించు.

## యూకే & యూరప్‌లో టీటీడీ & ఏపీఎన్నార్టీఎస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీనివాస కల్యాణాలు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఏపీఎన్నార్టీఎస్, టీటీడీ, పలు తెలుగు సాంస్కృతిక సంఘాలు విదేశాలలో శ్రీనివాస కల్యాణాలు అంగరంగవైభవంగా నిర్వహించాయి. సెప్టెంబర్ – అక్టోబర్ 2025 మధ్య యునైటెడ్ కింగ్‌డమ్, ఐర్లాండ్, 8 యూరోపియన్ దేశాలలోని 17 నగరాలలో శ్రీనివాస కల్యాణాలను నిర్వహించింది.

ఈ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎంఎస్‌ఎంఈ, సెర్ప్ & ఎన్నారై ఎంపవర్‌మెంట్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు.

టీటీడీ వేద పండితులు మరియు తిరుమలలోని పూజారులు ఆగమ సంప్రదాయం ప్రకారం ఈ కల్యాణాలను నిర్వహించారు. యూకే, ఐర్లాండ్, నెదర్లాండ్స్, జర్మనీ, ఫ్రాన్స్, పోలాండ్, స్వీడన్ మరియు స్విట్జర్లాండ్‌లలో ఈ కల్యాణాలకు భక్తుల నుండి విశేష స్పందన వచ్చింది.






info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

### అక్టోబరులో భక్తులకు అందించిన సహాయం

| ఆలయం వారీగా | విజ్ఞప్తులు | భక్తుల సంఖ్య |
|---|---|---|
| టీటీడీ | 99 | 306 |
| శ్రీకాళహస్తి | 5 | 18 |
| కాణిపాకం | 3 | 15 |
| ఇంద్రకీలాద్రి | 6 | 16 |
| ద్వారకా తిరుమల | 1 | 4 |
| సింహాచలం | 1 | 3 |
| శ్రీశైలం | 2 | 12 |
| మొత్తం | 117 | 374 |

### ఆలయాల సందర్శన సులభతరం:

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన ఆలయాల సందర్శనను ఎన్నార్టీలకు ఏపీఎన్నార్టీఎస్ సులభతరం చేస్తుంది. ఎన్నార్టీలు తమ ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక వారసత్వంతో తిరిగి మమేకమయ్యేందుకు తోడ్పాటునందిస్తుంది.

# ఏడు కొండలవాడి నుంచి ఏడు ఖండాలకు... పవిత్ర నాణేలు

ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన భక్తులు, విదేశాలలో నివసిస్తున్న ప్రవాస భారతీయ భక్తులు విదేశీ నాణేలను తిరుమల వెంకన్న హుండీలో ఎన్నో ఏళ్లుగా వేస్తూ వస్తునారు. ఆ నాణేలు ఆధ్యాత్మికపరంగా, భావోద్వేగపరంగా ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. శ్రీవారి హుండీ నుండి నేరుగా వచ్చిన ఆ నాణేలు ఎంతో పవిత్రమైనవని భక్తుల విశ్వాసం. ప్రపంచవ్యాప్తంగా జరిగే పలు శుభకార్యాలలో, ఆధ్యాత్మిక వేడుకలలో ఆ నాణేలను శ్రీవారి భక్తులు ఉపయోగిస్తుంటారు. ఆ క్రమంలోనే టీటీడీ నుంచి ఆ నాణేలను ఏపీఎన్నార్టీ కొనుగోలు చేసి ఏమాత్రం లాభాపేక్ష లేకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నార్టీలకు అందిస్తోంది. ఈ క్రయవిక్రయాలకు టీటీడీ బోర్డు ఆమోద ముద్ర కూడా ఉంది. నాణేలను లాట్‌లుగా విభజించి రూ.2000 మరియు రూ.1000 (నాణేల విలువ, షిప్పింగ్, హ్యాండ్లింగ్ ఛార్జిలు కలిపి) రకాల ప్యాకేజీలు/కిట్‌లుగా తయారుచేసి ఎన్నార్టీలకు అందిస్తారు. ఈ ప్యాకేజీలు/కిట్‌లను తిరుమల దర్శనం సమయంలో తిరమలలో ఉన్న ఏపీఎన్నార్టీఎస్ లైజన్ ఆఫీసర్ నుంచి లేదా తాడేపల్లిలోని ఏపీఎన్నార్టీఎస్ కార్యాలయం నుంచి ఎన్నార్టీలు పొందవచ్చు. ప్యాకేజీ/కిట్ కావాలనకున్న వారు కింద తెలిపిన లింక్ ద్వారా రిక్వెస్ట్ చేయవచ్చు.

https://apnrts.ap.gov.in/sacredcoins

మరింత సమాచారం కోసం, ఏపీఎన్నార్టీఎస్ 24 x 7 హెల్ప్ లైన్ నంబర్ +91-8500027678ని సంప్రదించవచ్చు.



# ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ, సంప్రదాయం, వారసత్వ ఉత్సవం

"ఆంధ్రప్రదేశ్ హెరిటేజ్ & కల్చర్: ఎ సెలబ్రేషన్ ఆఫ్ లెగసీ," పేరిట డిజిటల్ సాంస్కృతిక ప్రచారానికి ఏపీఎన్నార్టీఎస్ చొరవ తీసుకుంది. కళ, సాహిత్యం, ఆధ్యాత్మికత ద్వారా తెలుగు జాతి గొప్పదనాన్ని చాటిచెబుతూ తరాలు మరియు ప్రాంతాలను కలుపుతుంది.



### కనక దుర్గమ్మ గురించి కథల ఆవిష్కరణ:

ఈ ప్రచారం దుర్గా దేవి వివిధ అవతారాల యొక్క ప్రత్యేక వ్యాఖ్యానాలను ఆవిష్కరిస్తుంది. ప్రపంచానికి అతి తక్కువగా తెలిసిన గొప్పవ్యక్తుల గురించి, ఇతిహాసాల గురించి అన్వేషణ సాగిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలుగు ప్రజల సాంస్కృతిక అవగాహన మరియు ఆధ్యాత్మిక సంబంధాన్ని ఈ ప్రచారం పెంచుతుంది.



### దసరా ఉత్సవాల కవరేజ్:

భవిష్యత్తులో దసరా వేడుకల కవరేజ్ సరికొత్త రీతిలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆచారాలు, పుష్పాలతో అలంకరణలు, ప్రసాదాల వితరణ, జానపద ప్రదర్శనలు వంటివాటిని వినూత్నంగా డిజిటల్ ప్రచారం ద్వారా కవర్ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### సాహిత్య సారాంశం:
### కవి త్రయం మరియు ప్రముఖ కవులకు గౌరవం:

దిగ్గజ కవి త్రయం... నన్నయ, తిక్కన, ఎఱ్రప్రగడ మరియు కవి కృష్ణ శాస్త్రి వంటి సాహిత్య దిగ్గజాలను సముచితంగా గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలుగు సాహిత్యం మరియు సాంస్కృతిక రంగాలపై వారి ప్రభావాన్ని చాటి చెప్పేందుకు ఈ డిజిటల్ ప్రచార కార్యక్రమం ఉపయోగపడుతుంది.




### తోలు బొమ్మలు: పురాతన కళ:

తోలు బొమ్మలాట ఎంతో ప్రాచీనమైనది. తెలుగు సంస్కృతిలో దానికి ప్రత్యేకమైన భాగం ఉంది. కానీ, అది నానాటికీ అంతరించిపోతోంది. అందుకే, ఆంధ్రా సాంప్రదాయ కళ అయిన తోలుబొమ్మలాటకు ఈ కార్యక్రమం ద్వారా పునరుజ్జీవనం పోసేందుకు ఈ డిజిటల్ ప్రచారం వేదిక కానుంది.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678




### ఆలయ వారసత్వ సంపద: ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక స్తంభాలు:

తిరుపతి, విజయవాడ కనక దుర్గ ఆలయం, మంగళగిరి నరసింహ స్వామి ఆలయం వంటి ఐకానిక్ ఆలయాలపై ఈ డిజిటల్ ప్రచారం కార్యక్రమం దృష్టి సారించనుంది. ఆ ఆలయాల ఆచారాలు, ఇతిహాసాలు, వాస్తు,శిల్ప కళ గొప్పతనాన్ని సంగ్రహిస్తూ ఆధ్యాత్మిక పర్యాటకం మరియు సాంస్కృతిక అవగాహనను ఈ డిజిటల్ ప్రచారం ప్రేరేపించనుంది.




### అరకు కాఫీ ప్లాంటేషన్: ఒక విజువల్ జర్నీ

దేశవ్యాప్తంగా అరకు కాఫీకి, కాఫీ మొక్కల పెంపకానికి ఓ ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. అందుకే, వాటిపై ఒక కొత్త విజువల్ సిరీస్ సిద్ధం కానుంది. వ్యవసాయం, గిరిజన జీవనోపాధులు, ఆంధ్రప్రదేశ్ పర్యావరణ మరియు సాంస్కృతిక గుర్తింపును సూచించే అరకు కాఫీ ప్రత్యేక రుచిని ఈ డిజిటల్ ప్రచారం హైలైట్ చేస్తుంది.

### అట్ల తద్ది, దీపావళి, ధనత్రయోదశి వేడుకలు:

అట్ల తద్ది, దీపావళి, ధనత్రయోదశి సంప్రదాయాలను, పండుగ ఆచారాలు, పండుగనాడు చేసే ప్రత్యేక వంటకాలను ఆకర్షణీయమైన కథల రూపంలో ఈ డిజిటల్ ప్రచారం ద్వారా ముందుకు తీసుకువెళ్లనున్నారు.










### కూచిపూడి నృత్య కళ: బీవీఆర్ శర్మ వారసత్వం

కూచిపూడి నృత్యానికి, నాట్యరంగానికి బీవీఆర్ శర్మ చేసిన సేవలను ఈ డిజిటల్ ప్రచారం ద్వారా గౌరవించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కళల చారిత్రక మూలాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి చాటిచెప్పనున్నారు.

# ఎన్నారైల న్యాయపరమైన అంశాలు-విదేశాల నుంచి న్యాయ పోరాటంలో ఎదురయ్యే సవాళ్లు

రచన : సీ.ధనుంజయ్ చౌదరి (MS, LLB)
ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్, ఏపీఎన్నార్టీ సెల్ లీగల్ అడ్వైజర్

భారతదేశపు ప్రపంచ సంఘంలో ఎన్నారైలు అంతర్భాగంగా ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, దేశాభివృద్ధికి వారు గణనీయంగా సహకరిస్తున్నారు. స్వదేశంతో బలమైన సంబంధాలున్నప్పటికీ చాలామంది ఎన్నారైలు భారతదేశంలో చట్టపరమైన, న్యాయపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆస్తి వివాదాలు మొదలు క్రిమినల్ ఫిర్యాదుల వరకు న్యాయం కోసం పోరాడుతునారు. అయితే, భారతీయ న్యాయ వ్యవస్థలోని సంక్లిష్టత వల్ల చాలాసార్లు ఎన్నారైలు చిన్నచిన్న విషయాలలో కూడా దీర్ఘకాలిక న్యాయపోరాటం చేయాల్సి వస్తోంది.

ఎన్నారైలు ఎదుర్కొనే అత్యంత సాధారణ సమస్యలలో ఒకటి ఆస్తి వివాదాలు. భూముల ఆక్రమణలు, భూ కబ్జాలు, న్యాయపరమైన చిక్కుల్లో ఉన్న భూమి అమ్మకాలు, అద్దెదారుల ఆక్రమణ వంటివి. అయితే, ఈ కేసుల విచారణకు ఎన్నారైల గైర్హాజరు కారణంగా వారు తరచుగా దోపిడీకి గురవుతుంటారు. వారి తరఫున నమ్మకమైన స్థానిక ప్రాతినిధ్యం లేకపోవడం, చట్టపరమైన జాప్యం వంటి కారణాలతో ఎన్నారైల చట్టపరమైన హక్కులను రక్షించడం కష్టతరమవుతోంది.

ఇక, కుటుంబ, వైవాహికపరమైన సమస్యలు కూడా ఎన్నారైలకు ఆందోళన కలిగిస్తున్నాయి. వేల మైళ్ల దూరంలో నివసిస్తున్న ఎన్నారైలకు విడాకులు, పిల్లల సంరక్షణ, వారసత్వ సంబంధిత కేసుల విచారణకు హాజరు కావడం అన్ని సమయాల్లో సాధ్యం కాదు. కానీ, చాలా క్రిమినల్ లేదా సివిల్ కేసులలో పదేపదే కోర్టు హాజరు కావాలన్నది భారత న్యాయ వ్యవస్థ ఆదేశాలు. ఆ ఆదేశాలు వల్ల ఎన్నారైలు ఆర్థిక మరియు భావోద్వేగ ఒత్తిడికి గురవుతారు.

ఎన్నారైలు, స్థానిక పోలీసుల మధ్య సమన్వయలోపం...కొన్ని రాష్ట్రాలలో కేంద్రీకృత ఎన్ఆర్ఐ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థల లోపం, విధానపరమైన సంక్లిష్టతలు కలగలిసి ఎన్నారైలకు మరిన్ని చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. ఆ క్రమంలోనే ఎంతోమంది ఎన్నారైలు సరైన న్యాయ సహాయం పొందడంలో, తమ కేసులు సమర్థవంతంగా వాదించుకునేలా చూసుకోవడంలో పెను సవాళ్లను ఎదుర్కొంటున్నారు.

### పరిష్కారాలు:

- **సంస్థాగత వ్యవస్థలను బలోపేతం చేయడం:** ఎన్నారై పోలీసు సెల్స్, న్యాయ సహాయం, డిజిటల్ ఫిర్యాదు పరిష్కార వేదిక వంటి ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేయడం.
- **సమన్వయం:** సకాలంలో న్యాయం జరగడానికి రాయబార కార్యాలయాలు, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు న్యాయవ్యవస్థల మధ్య సమన్వయం
- **చట్టపరమైన సరళీకరణ:** ఎన్నారైలకు న్యాయ సహాయం అందించే విధానాలను సరళీకరించడం అత్యవసరం. ఎన్నారైల హక్కులను పరిరక్షించడం చట్టపరమైన అవసరం, నైతిక బాధ్యత

పాత క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (CRPC – సీఆర్పీసీ) స్థానంలో వచ్చిన భారతీయ నాగరిక సురక్ష సంహిత (BNSS – బీఎన్ఎస్ఎస్), 2023లోని సెక్షన్ 173(1) ఎఫ్ఐఆర్ దాఖలు, ఎఫ్ఐఆర్ సమాచార రికార్డింగ్, బాధితుడి వాంగ్మూలం రికార్డింగ్ వంటి విషయాలను వివరిస్తుంది. బీఎన్ఎస్ఎస్ కు లోబడి ఏ పోలీసు స్టేషన్ లో అయినా పరిధితో సంబంధం లేకుండా ఫిర్యాదు చేయడం పౌరుల హక్కు.

### ముఖ్యాంశాలు:

1. **జీరో ఎఫ్ఐఆర్:** భారతీయులైనా, ఎన్నారైలైనా నేరం జరిగిన ప్రాంతం ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో లేకపోయినా జీరో ఎఫ్ఐఆర్ దాఖలు చేయవచ్చు
2. **బదిలీ:** రిజిస్ట్రేషన్ తర్వాత ఆ ఎఫ్ఐఆర్ సంబంధిత అధికార పరిధి ఉన్న పోలీసు స్టేషన్‌కు దర్యాప్తు కోసం బదిలీ అవుతుంది
3. **తక్షణ రిజిస్ట్రేషన్:** సైబర్ నేరాలు, భూ కబ్జాలు, ఆర్థిక మోసాలు వంటి నేరాలపై తక్షణమే ఫిర్యాదు చేసే వెసులుబాటును జీరో ఎఫ్ఐఆర్ కల్పిస్తుంది.
4. **చట్టపరమైన ఆధారం:** సెక్షన్ 173(1) BNSS, సుప్రీంకోర్టు ఆదేశాలు, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల నుండి జీరో ఎఫ్ఐఆర్ విధానం అమల్లో ఉంది.
5. **ఎన్నారైలకు అవకాశం:** ఎన్నారైలు జీరో ఎఫ్ఐఆర్‌ను ఇలా దాఖలు చేయవచ్చు:
   - రాష్ట్ర పోలీసు పోర్టల్‌లు లేదా ఎన్నారై పోలీసు సెల్స్ ద్వారా ఆన్‌లైన్‌లో జీరో ఎఫ్ఐఆర్ దాఖలు చేయవచ్చు
   - భారతదేశంలో తమ అధికార ప్రతినిధుల ద్వారా జీరో ఎఫ్ఐఆర్ దాఖలు చేయవచ్చు
   - సంబంధిత పోలీసు అధికారి తప్పనిసరిగా జీరో ఎఫ్ఐఆర్‌ను రిజిస్టర్ చేసి సంబంధిత అధికార పరిధికి ఆ ఎఫ్ఐఆర్ ను బదిలీ చేయాలి.

### సెక్షన్ 173(1) BNSS నిబంధనలు:

నేరం జరిగిన సమాచారం, నేరం జరిగిన ప్రాంతంతో సంబంధం లేకుండా మౌఖికంగా లేదా ఎలక్ట్రానిక్ సమాచారం ద్వారా పోలీసు స్టేషన్ ఇన్‌చార్జ్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు.

(i) మౌఖికంగా ఫిర్యాదు చేస్తే సమాచారం ఇచ్చిన వ్యక్తికి ఆ ఫిర్యాదు చదివి వినిపించాలి. ఆ సమాచారం, ఇచ్చిన వ్యక్తి ఫిర్యాదుపై సంతకం చేయాలి

(ii) ఎలక్ట్రానిక్ సమాచారం అయితే... సమాచారం ఇచ్చిన వ్యక్తి మూడు రోజులలోపు సంతకం చేసిన తర్వాత అది రికార్డు చేయాలి. అది పోలీసులు అధికారిక పుస్తకంలో నమోదు చేయాలి.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్‌లైన్
+91 863 2340678
+91 85000 27678

## ప్రపంచవ్యాప్తంగా ప్రవాస తెలుగు ప్రజల సంక్షేమం కోసం APNRT స్పెషల్ సెల్స్

**ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నార్టీ స్పెషల్ సెల్స్ ఏర్పాటు:** G.O.Rt.No. 658, 07.04.2025 ద్వారా ఏపీలోని ప్రతి జిల్లాలో నాన్-రెసిడెంట్ తెలుగు (ఎన్నార్టీ) స్పెషల్ సెల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎన్నార్టీల సంక్షేమం, ఫిర్యాదుల పరిష్కారం, విభాగాల మధ్య సమన్వయం కోసం రాష్ట్ర సంస్థాగత చట్రాన్ని ఈ సెల్స్ బలోపేతం చేస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలుగు ప్రజలకు పాలనను చేరువ చేసేందుకు ఈ సెల్స్ ఉపయోగపడుతాయి.

**కార్యాచరణ నిర్మాణం:**

- జిల్లా కలెక్టరేట్‌లలో సింగిల్-విండో పరిష్కార వ్యవస్థగా ప్రతి స్పెషల్ సెల్ పనిచేస్తుంది. ఎన్నార్టీల ఫిర్యాదులను సమన్వయం, జవాబుదారీతనం, సాంకేతికతతో పరిష్కరిస్తారు.
- సీనియర్ రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో కేడర్): ఆస్తి, వారసత్వ, భూ వివాదాలను పరిష్కరిస్తారు.
- నియమిత పోలీసు అధికారి (ఎస్ఐ/సీఐ ర్యాంక్): క్రిమినల్ కేసులు, వైవాహిక వివాదాలు, చీటింగ్ కేసులు, మోస సంబంధిత ఫిర్యాదులను పరిష్కరిస్తారు.

ఎన్నార్టీలకు, పరిపాలన మరియు చట్టపరమైన సంస్థల మధ్య వారధిగా స్పెషల్ సెల్స్ పనిచేస్తాయి. ఈ క్రమంలోనే 111 ఫిర్యాదులను జిల్లా స్పెషల్ సెల్స్ కు ఏపీఎన్నార్టీ నివేదించింది.

## మంగళగిరిలో చేనేత శాల : ఆంధ్రప్రదేశ్ చేనేత వారసత్వ పునరుజ్జీవనం

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించే క్రమంలో ఒక గొప్ప అడుగు పడింది. 2024లో మంగళగిరిలో వీవర్ శాల (చేనేత శాల)ను ఎన్నార్టీలు, స్థానిక చేనేత కళాకారులు, ఇతర భాగస్వాములు ప్రారంభించారు. చేనేత కార్మికులకు ప్రత్యేకమైన గుర్తింపును ఇచ్చేందుకు ఈ చేనేత శాలను ప్రారంభించారు. సంప్రదాయ చేనేత కళాకారులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, ఆధునిక సాంకేతికతను పరిచయం చేయడం కోసం ఈ చేనేత శాలను అంకితం చేశారు. ఆంధ్రప్రదేశ్ చేనేత వారసత్వాన్ని గుర్తించడం, సంరక్షించడం కోసం ఏర్పాటు చేసిన ఈ చేనేత శాల నవయుగానిని నాంది పలికింది.

**వారసత్వం మరియు ఆవిష్కరణల కేంద్రం:**

మంగళగిరిలోని వీవర్ (చేనేత) శాల సంప్రదాయం, ఆవిష్కరణల కలయికను ప్రతిబింబిస్తుంది. పూర్వీకుల కళాత్మకత, ఆధునిక డిజైన్ ల కలయికతో ఆంధ్రప్రదేశ్ చేనేత వారసత్వాన్ని ఇనుమడింపజేయడం ఈ వీవర్ శాల లక్ష్యం. రాష్ట్ర సాంస్కృతిక సంరక్షకులుగా చేనేత కళాకారులను ప్రభుత్వం గౌరవిస్తోంది. డిజిటల్, డిజైన్ ఆధారిత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నేతన్నలు ఇమిడేందుకు ఈ వీవర్ శాల దోహదపడుతుంది.

**చేనేత కళాకారుల నైపుణ్య శిక్షణ :**

నిరంతర అభ్యాసం, సామర్థ్యాలకు సానబెట్టడం వీవర్ శాల ప్రధాన ఉద్దేశ్యం. ప్రత్యేక శిక్షణ మాడ్యూళ్ల ద్వారా నేతన్నలకు అధునాతన చేనేత సాధనాలు, డిజైన్ టెక్నిక్‌లు, డిజిటల్ నైపుణ్యాలు అందిస్తారు. చేనేతల వారసత్వ కళాత్మకత, సమకాలీన మార్కెట్ ల మధ్య అంతరాన్ని తగ్గించడం ఈ వీవర్ శాల లక్ష్యం. ఏపీ చేనేత కళాకారులు తమ కళాత్మకతతో ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా, గుర్తింపు పొందేలా తీర్చిదిద్దడమే వీవర్ శాల ఉద్దేశ్యం.

**స్థానిక చేనేత షాపుల నుంచి ప్రపంచ వేదికల వరకు:**

చేనేత కళాకారులు, కార్మికుల స్థానిక సాధికారతకు మాత్రమే వీవర్ శాల పరిమితం కాదు. ఆంధ్రప్రదేశ్ చేనేత వారసత్వాన్ని ప్రపంచ వేదికపై నిలిపడమే దాని లక్ష్యం. ఆధునిక డిజైన్, స్థిరమైన ఉత్పత్తి విధానాలు, అంతర్జాతీయ సహకారాలను సమైక్యం చేయడం దాని ముఖ్య ఉద్దేశ్యం. ప్రపంచ స్థాయి గుర్తింపు పొందేందుకు చాలాకాలంగా మంగళగిరి చేనేత కళాకారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలమయ్యేందుకు ఈ వీవర్ శాల దోహదపడుతుంది. ఇక్కడ నేతన్న నేసిన ప్రతి దారం వారసత్వం, స్థిరత్వం, ఆవిష్కరణల కథను..నేతన్నల వెతలను కళ్లకు కడుతుంది.

**మరిన్ని వివరాలకు సంప్రదించండి** Weavershala Contact No: +91 9392059411

# విదేశ్ సంపర్క్ స్టేట్ ప్రోగ్రాం (ఔట్‌రీచ్ కాన్ఫరెన్స్)

## కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య మైలురాయి వంటి కలయిక



విదేశ్ సంపర్క్ ప్రోగ్రాం (VSP –వీఎస్పీ)... ప్రపంచంలోని పలుదేశాలో నివసిస్తున్న ఎన్నారైలతో భారత దేశం ఏ విధంగా అనుబంధం కలిగి ఉంది అని తెలుసుకునేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MEA – ఎంఈఏ) ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత లోతైన సమన్వయాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఎన్నారైల సమస్యల పరిష్కారం, సంక్షేమం, పాస్‌పోర్ట్ సేవలు, ఎన్నారైల అవసరాలను నేరుగా పరిష్కరించేందుకు ఈ వీఎస్పీని రూపొందించారు.

విజయవాడలోని తాజ్ వివంతలో 'విదేశ్ సంపర్క్ స్టేట్ రాష్ట్ర ఔట్‌రీచ్ కాన్ఫరెన్స్–2025'ను ఏపీఎన్నార్టీఎస్ నిర్వహించింది. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎన్నార్టీ ప్రతినిధులు ఒకే చోట కలిసిన చరిత్రాత్మక సదస్సు ఇది.

**థీమాటిక్ సెషన్స్:**

- భారతీయ మరియు తెలుగు డయాస్పోరాతో అనుసంధానం
- సురక్షిత మరియు చట్టబద్ధమైన వలస
- ఎన్నారైల సంక్షేమం మరియు రక్షణ
- పాస్‌పోర్ట్ మరియు కాన్సులర్ సేవలు
- నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, మెరుగైన ఉపాధి అవకాశాలు
- ప్రవాస తెలుగు ప్రజల కోసం వాణిజ్యం & పెట్టుబడి అవకాశాలు

ఈ సదస్సుకు అరుణ్ కుమార్ చటర్జీ, సెక్రటరీ (CPV & OIA) కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కవేటి విజయానంద్, IAS, చీఫ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలు సహ అధ్యక్షత వహించరు. SERP, MSME & NRI సాధికారత & సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాటు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలువురు సీనియర్ అధికారుల ఈ సదస్సులో పాల్గొన్నారు.



### "ప్రపంచ సమైక్యత కోసం ఒక విజన్"

కొండపల్లి శ్రీనివాస్, SERP, MSME & NRI సాధికారత శాఖ మంత్రి

ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ మరియు మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాబోయే ప్రవాసీ భారతీయ దివస్‌ను ఏపీ నిర్వహించాలని ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ ఒక పార్టిసిపెంట్ మాత్రమే కాదని, ప్రపంచ వృద్ధికి ఏపీ తనవంత సహకారమందిస్తుందని స్పష్టం చేశారు.

## “వలసదారుల సంక్షేమాన్ని పునర్నిర్వచించడం”

డా. రవికుమార్ పి. వేమూరు,
సలహాదారు (NRI వ్యవహారాలు) & APNRT సొసైటీ అధ్యక్షుడు



విదేశాలలో గౌరవం పొందాలంటే నైపుణ్య ఆధారిత వలస అవసరమని రవి కుమార్ చెప్పారు. విదేశాలలో నిజమైన రక్షణ గౌరవం నుండి లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గౌరవం ఔన్నత్యం నుండి వస్తుందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలలో శిక్షణ, భాషా నైపుణ్యం, సాంస్కృతిక అవగాహన వంటి కార్యక్రమాలను ఆయన పిలుపునిచ్చారు. నైపుణ్య అభివృద్ధిలో ఏపీఎన్నార్టీఎస్ నాయకత్వాన్ని బలోపేతం చేశామని అన్నారు.

## “డయాస్పోరా వ్యవహారాలలో సహకార సమాఖ్యవాదం”

అరుణ్ కుమార్ చటర్జీ, సెక్రటరీ (CPV & OIA), కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ



ఎన్నారైలకు సేవలందించేందుకు కేంద్ర మరియు రాష్ట్రాల మధ్య భాగస్వామ్యం అవసరమని చటర్జీ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నారైల సంక్షేమం కోసం విదేశ్ సంపర్క్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పౌర సేవలలో భారతదేశం ఎంతో ముందుందని, పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం మన దేశ సమర్థతకు నమూనా అని అన్నారు. 2014లో 91 లక్షల పాస్‌పోర్ట్ ల నుండి 2024లో 1.46 కోట్ల పాస్ పోర్ట్ లకు చేరడం అందుకు నిదర్శనమని చెప్పారు. విజయవాడ మరియు విశాఖపట్నంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాలను ఏర్పాటు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని చటర్జీ ప్రశంసించారు.



## “రాష్ట్రం - కేంద్రం వారధిని బలోపేతం చేయడం”

షంషేర్ సింగ్ రావత్, IAS, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వంతో చరిత్రాత్మక సహకారానికి ఈ ఈవెంట్ ఒక వేదిక అని, ఇందుకు కేంద్ర విదేశీ మంత్రిత్వ శాఖకు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. “విదేశ్ సంపర్క్ ప్రోగ్రాం రాష్ట్రం మరియు కేంద్రం మధ్య వారధిని బలోపేతం చేస్తుందని తెలిపారు.

## కవేటి విజయానంద్, IAS, చీఫ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



రియల్-టైమ్ గవర్నెన్స్, రియల్-టైమ్ సమన్వయంతో ప్రజల కోసం వేగవంతమైన, మెరుగైన, ప్రపంచస్థాయి సేవలను అందించగలమని విజయానంద్ తెలిపారు.




## ఎన్ఆర్ఐల ఫిర్యాదుల పరిష్కారంలో సీఐడీ పాత్ర కీలకం

కడియం చక్రవర్తి, IPS, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, CID, ఆంధ్రప్రదేశ్

ఎన్ఆర్ఐల ఫిర్యాదుల పరిష్కారంలో సీఐడీ పాత్ర కీలకమని చక్రవర్తి తెలిపారు. ముఖ్యంగా వైవాహిక వివాదాలు, వలస మోసాల కేసుల గురించి ఆయన వివరించారు. నివారణ, దర్యాప్తు, మరియు పునరావాసం తమ విధానమని చెప్పారు. జాతీయ మహిళా కమిషన్‌తో కలిసి నిర్వహించిన సరిహద్దు సమన్వయం, కౌన్సెలింగ్ విధానాలు, అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు.

## B.S. ముబారక్, జాయింట్ సెక్రటరీ (PSP), MEA

పాస్‌పోర్ట్ కేవలం ఒక డాక్యుమెంట్ కాదని, అది సంపద మరియు సాధికారతకు పాస్ అని ముబారక్ చెప్పారు. 3 రోజుల్లో పాస్ పోర్ట్ వెరిఫికేషన్ పూర్తి చేసిన ఏపీ పోలీసులను ఆయన అభినందించారు. దేశవ్యాప్తంగా వేగవంతమైన ధృవీకరణలలో ఇది ఒకటని ప్రశంసించారు. భారతదేశం యొక్క డిజిటల్ గవర్నెన్స్ లో 10 కోట్లకు పైగా పాస్ పోర్టులు ఒక మైలు రాయి అని అన్నారు.





## డా. సుయాష్ Y. చవాన్, IFS, రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్, విశాఖపట్నం

11 తీరప్రాంత జిల్లాలకు పాస్ పోర్ట్ సేవలను చేరువ చేసే అంశం గురించి చవాలన్ చర్చించారు. మొబైల్ పాస్‌పోర్ట్ వ్యాన్‌లు, అరకు %ఉూ్రాూఖ% వంటి ఆవిష్కరణలు గిరిజన సమాజానికి ఎంతో ఉపయోగకరమన్నారు. పాస్‌పోర్ట్ రెక్కలను ఇస్తుందని, ప్రజలు సరైన దిశలో ఎగరాలని కోరారు.

## S. విజయ లక్ష్మి, యాక్టింగ్ పాస్‌పోర్ట్ ఆఫీసర్, RPO విజయవాడ

విజయవాడ రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసులో 2025లో 2.6 లక్షల పాస్ పోర్ట్ లను ప్రాసెస్ చేశామని విజయ లక్ష్మి తెలిపారు. బెస్ట్ పెర్ఫార్మింగ్ ఆఫీస్ గౌరవాన్ని తమ ఆఫీసు గెలుచుకుందని చెప్పారు. అవకాశం, పారదర్శకత, మరియు విశ్వాసం తమ మిషన్ అని తెలిపారు.




info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678



## “కాన్సులర్ సేవలు & డిజిటల్ గవర్నెన్స్‌ను బలోపేతం చేయడం”

### నబ కుమార్ పాల్, డైరెక్టర్ (CPV), వీజాూ

భారతదేశపు కాన్సులర్ వ్యవస్థ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ యొక్క అత్యాధునిక స్థాయిలో ఉందని కుమార్ పాల్ తెలిపారు. 2014 నుండి 7,000 మృతదేహాలను స్వదేశానికి తిరిగి తీసుకువచ్చామని చెప్పారు. పారదర్శక ధృవీకరణ మరియు సంక్షేమం కోసం ఈ-సనద్, ఈ-కేర్, మదద్ లను ప్రారంభించామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ పీ పోర్టల్ ద్వారా జాతీయత ధృవీకరణలో 98% సక్సెస్ రేటు సాధించిందని కితాబిచ్చారు.

## “వలస కార్మికుల సాధికారత & నైపుణ్య అభివృద్ధి”

### గీనా యుయికా, జాయింట్ సెక్రటరీ (EP & W డివిజన్), MEA



ప్రవాస్య కౌశల వికాస యోజన (PKVY) నుండి ప్రాజెక్ట్ ప్రయాస్ వరకు భారతదేశం యొక్క వలస విధానం నిర్మాణాత్మక, సురక్షిత, మరియు నైపుణ్య ఆధారిత క్రియాశీలతను స్పష్టం చేస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన 7 PDOT సెంటర్‌లు, ఏపీఎన్నార్టీ నాయకత్వం ఈ పరివర్తనకు కారణమని కొనియాడారు.



## “మా కార్మికులు రాష్ట్రానికి, దేశానికి ప్రతినిధులు”

### రాధాకృష్ణ రవి, APNRT ప్రతినిధి

కార్మికుల కోసం సాంస్కృతిక మరియు భాషా శిక్షణ అవసరమని రాధాకృష్ణ రవి అన్నారు. భారత మిషన్‌లలో తెలుగు మాట్లాడే సిబ్బంది, ఎన్నారై కుటుంబ వివాదాల పరిష్కారం కోసం బలమైన వ్యవస్థ ఉండాలని అభిప్రాయపడ్డారు.

## “ఆర్థిక దౌత్యం మరియు ప్రపంచ భాగస్వామ్యాలు”

### ధవల్ విజయ రాఘవ, OSD (ఆర్థిక దౌత్యం), MEA



భారతదేశపు ఇండో-పసిఫిక్ విజన్ లో ఆంధ్రప్రదేశ్ యొక్క పాత్రను రాఘవ వెల్లడించారు. అనంతపురంలో కియా మోటార్స్ నుండి విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ వరకు ప్రపంచ వృద్ధికి ఏపీ ఒక నమూనాగా నిలిచిందని ప్రశంసించారు.




## "ప్రపంచానికి నైపుణ్యం"

సీతా శర్మ, సలహాదారు - ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ & మొబిలిటీ

ప్రతిభా ప్రమాణాలను పెంచడం, ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుందని సీతా శర్మ అన్నారు. జర్మన్ భాషా సమైక్యత, అంతర్జాతీయ సర్టిఫికేషన్లు, నైపుణ్య డాష్‌బోర్డ్ డిజిటల్ నైపుణ్య డేటాను వలస డేటాతో లింక్ చేయడం వంటి అంశాలను ప్రస్తావించారు.

## "డయాస్పోరాతో అనుసంధానం బలోపేతం చేయడం"

అంకన్ బెనర్జీ, జాయింట్ సెక్రటరీ (డయాస్పోరా ఎంగేజ్ మెంట్), MEA

ప్రవాస తెలుగు ప్రజలు లేదా ప్రవాస భారతీయులతో అనుసంధానం కావాలంటే నాలుగు C లు అవసరమని బెనర్జీ అన్నారు. కేర్, కనెక్ట్, సెలబ్రేట్, కంట్రిబ్యూట్ అని వివరించారు. APNRT సొసైటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు.



## "సురక్షిత వలస: డిజిటల్ ఫ్రాంటియర్"

సురిందర్ భగత్, జాయింట్ సెక్రటరీ (ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ & PGE), కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

పారదర్శక వలస కోసం అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఫ్రేమ్ వర్క్ గురించి ఆయన వివరించారు. ఈ-మైగ్రేట్ పోర్టల్ ఇంటిగ్రేటింగ్ పాస్‌పోర్ట్, బీమా, రిక్రూట్‌మెంట్, 50 లక్షలకుపైగా ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ లు, కొత్త ఇమిగ్రేషన్ బిల్ చివరి దశలో ఉండడం, ప్రవాసీ భారతీయ సహాయతా



కేంద్రాల, 24 x 7 హెల్ప్ లైన్లు ఈ ఫ్రేమ్ వర్క్‌లో భాగమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ ఆఫీస్ కోసం ప్రతిపాదన వచ్చిందని, అది తుదిదశ సమీక్షలో ఉందని చెప్పారు. ప్రతి భారతీయుడు సురక్షితంగా, చట్టబద్ధంగా మరియు గౌరవంతో వలస వెళ్లాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు.

## "సహకార గవర్నెన్స్ వైపు"

ముకేష్ కుమార్ మీనా, IAS, ప్రిన్సిపల్ సెక్రటరీ, GAD

విపత్తు నిర్వహణ, ఏపీలో మెడికల్ టెస్టింగ్ సెంటర్లు, MEA, APNRT, మరియు స్థానిక ఏజెన్సీల మధ్య శాశ్వత సమన్వయం ఉండాలని మీనా అన్నారు.



## అక్కిలి నాగేంద్ర బాబు, డైరెక్టర్ (ఆపరేషన్స్), APNRT సొసైటీ,




కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర, రాష్ట్ర అధికారులందరికీ నాగేంద్ర బాబు కృతజ్ఞతలు తెలిపారు. విదేశ్ సంపర్క్ ప్రోగ్రాం విజయవంతమైందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యొక్క సహకారం, సమన్వయం, ఆవిష్కరణలను ఈ విజయం ప్రతిబింబిస్తుందని తెలిపారు.

విదేశ్ సంపర్క్ 2025 కాన్ఫరెన్స్ ఒక సామూహిక సదస్సు–సురక్షిత వలస, నైపుణ్య ఆధారిత చలనశీలత, మరియు ప్రపంచ సమైక్యతను పునరుద్ఘాటించింది.

## "రాష్ట్ర దృక్కోణాలు మరియు చొరవలు"

G. గణేష్ కుమార్, IAS, మేనేజింగ్ డైరెక్టర్, OMCAP




సురక్షిత మరియు నైపుణ్య ఆధారిత వలసలపై అవగాహన కల్పించడం అవసరమని గణేష్ కుమార్ చెప్పారు. చట్టవిరుద్ధ మధ్యవర్తుల నుండి ఆశావాదులను రక్షించడానికి OMCAP మిషన్ అవగాహన కల్పిస్తుందన్నారు. డిజిటల్ ధృవీకరణ, నైపుణ్య లింకేజీలను వివరించారు. అవగాహన బలమైన రక్షణ అని అన్నారు. PDOT శిక్షణ కోసం 13 మోడల్ కెరీర్ సెంటర్‌లు, చట్టవిరుద్ధ రిక్రూట్‌మెంట్‌కు వ్యతిరేకంగా జిల్లా విజిలెన్స్ సెల్స్, గ్రామస్థాయి అవగాహన కోసం విలేజ్–లెవల్ స్కిల్ ఆఫీసర్‌లు నియమించామని తెలిపారు.

## ఏపీఎన్నార్టీఎస్‌లో న్యాయ సలహాదారు సేవలు

**ధనుంజయ్ చౌదరి. సీ**
– న్యాయ సలహాదారు,
APNRTS

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదిగా సివిల్, క్రిమినల్ మరియు ఆస్తి సంబంధిత కేసులు వాదించడంలో అపార నైపుణ్యం సంపాదించారు ధనుంజయ్ చౌదరి. ప్రపంచవ్యాప్తంగా ఎన్నార్టీల నుంచి వచ్చే ఫిర్యాదులకు సకాలంలో న్యాయ పరిష్కారాన్ని ఆయన అందిస్తున్నారు.

